# తొలిమొగ్గలు



ఆర్. యం. చిదంబరం

★

ప్రతి తెర వెనకనుండి, ప్రకృతి ఎంత ధరించిన ఆభరణాలలో అటూయిటూ కదిలే రత్నాలకు. ఎన్నో నక్షత్రాలు తళుక్కుమన్నాయి. ప్రతిరోజూ సంధ్య నవ్వుతూ అలంకరించగానే చుక్కలు ప్రత్యక్షమవుతున్నాయి. బయటి ప్రపంచం అర్థంకాని అశాంతిలో మునిగినప్పుడు—ఏదో అంతులేని మనసులో లీనమై పోయినప్పుడు—ప్రకృతి పరిశరింపులో కొత్తదనం, ఆకర్షణ, ప్రత్యేకత కనిపించవు. కాని, మీరు చిటుక్కుమన్నా వినిపించే నిశ్శబ్దత లోని. సోలి, నిద్రిస్తున్న ప్రాణులు, అనుభవాలు, జ్ఞాపకాలు వీటిమీద భద్రంగా పరిచిన పూలపొర కాగితంలాంటి పట్టుగుడ్డను మెల్లిదిగా తొలగిస్తున్న చల్లగాలి—వీటిమధ్య తమ కిటికీలోంచి బయటకు తొంగిచూస్తే, అంతా ఎంతో కొత్తగా కనిపిస్తుంది

మీరు ఎన్నోసార్లు ప్రశ్నించుకున్నారు. జీవితంలో 'ఆనందమనేది ఎక్కడ దొరుకుతుంది?' అని—పెద్ద మేడలో రెండో అంతస్తులో నివసిస్తూ, ఎనిమిదయ్యేలోగా నాలుగుసార్లు కాఫీ, టూత్ పేస్ట్ తాగుతూ, మోజులేనప్పు నగలో సట్లు

ఇట్లల్లో దాక్కుంటూ వుండటంలోనా?..... గొప్ప వుద్యోగం చేస్తూ అందరూ వంగి వంగి సలాము చేస్తుంటే గర్వంగా ఠీవిగా అందుకోటంలోనా?" నన్నడిగితే వీటిలో అహం భావం, అశాంతి వున్నాయికాని ఆత్మానందం లేదు. ఈ పాతికేళ్ళలో నేను కనుక్కొన్న నిజం యిది. మీరు అంగీకరించినా, లేకపోయినా సరే—కళ్ళు మూసుకొని పడుకోండి. (నిద్రను మాత్రం దగ్గరకు రానీయకండి—పీడకలలు వస్తాయి) మీరు చిన్నప్పట్నుంచీ కన్న కలలన్నీ నిజమైనట్లు వూహించుకోండి. వర్తమానాన్ని మర్చిపోండి. అంటే వళ్ళు పులకరిస్తుంది. మనసు వికసిస్తుంది. రక్తంపొంగి పొరలుతుంది. నాదృష్టిలో ఇదే మహోత్కృష్టమైన అనుభవం.

శ్యామల ఎప్పుడో నిద్రపోయింది. వారు క్యాంపు వెళ్ళారు. మూడు రోజులైంది. మొన్న గుళ్ళో హరికథా కాలక్షేపంతో కాలాన్ని తరిమికొట్టాను. నిన్న ఏదో పుస్తకం చదువుతూ నిద్రపోయాను. అప్పుడే పదికావస్తోంది. నిద్రాదేవి మా ఇంటివైపన్నా వచ్చినట్లు లేదు.

టేబిలుమీదున్న పుస్తకం తీశాను. అదేదో ఆంగ్లకవి ఆత్మకథ—పది పేజీలు చదివేసరికి మావారు ఓమాటన్న మాటలు జ్ఞాపకొచ్చాయి.

'ప్రతివారి జీవితంలోనూ ఎన్నో చిత్రమైన సంఘటనలు జరుగుతాయి. అనుభవాలు పలకరిస్తాయి. అందులో సగానికిసగం కొత్తవి. ఎన్నడూ మనం కనీవిని ఎరుగనివి. అందుచేత ఎవరు ఆత్మకథ రాసినా చలామణీ అయిపోతుంది. అప్పుడా మాటలు విని నవ్వుకున్నాను. కాని ఆలోచిస్తే అందులో నిజం లేకపోలేదు. నా ఆత్మకథ రాస్తే ఎలా వుంటుంది? పూర్తి చేయగలనో లేదో తెలియదు. కాని, వుపోద్ఘాతం మాత్రం సాగిపోయింది.

• • •

అప్పటికి నాకు పద్దెనిమిదేళ్ళు. స్కూలుఫైనల్తో చదువుకు స్వస్తిచెప్పి ఇంటిపనిలో తరిఫీదవుతున్నా. నాన్నగారు రెండేళ్ళు తిరిగి తిరిగి ఓ మంచి సంబంధం తీసుకొచ్చారు. 'అబ్బాయి బి. ఏ. ప్యాసై వుద్యోగంలో వున్నాడు. బుద్ధిమంతుడు' అన్నారు గర్వంగా.

ఆమాటలు తల్చుకుంటే ఇప్పటికీ నాకు నవ్వొస్తుంది. చెప్పొద్దూ? అప్పుడప్పుడు మా వార్ని 'ఏమండీ! మీరుబుద్ధిమంతులట! మా నాన్నగారు చెప్పారు!' అంటూ ఏడిపించటం, ఆయన కోపం నటిస్తూ అరగంట మౌనం వహించి, నాచేత 'క్షమాపణ' చెప్పించుకోటం. ఇలా చాలా సార్లు జరిగింది.

కాపురానికి వచ్చాక రెండు నెలలు హాయిగా గడిచిపోయాయి. ఆయన నాకనుగుణంగా నడుచుకునేవారు. అంతకంటె భార్య కోరతగినదేముంది? ప్రతిఆదివారం సినిమాకు వెళ్ళక తప్పదు. తనకిష్టం కాకపోయినా, నాకోసం హిందీ సినిమాలకు వచ్చేవారు. కాని వున్నట్టుండి, ఈ ప్రశాంత వాతావరణంలో తుఫాను రేగింది.

'చూడు శశీ!... నువ్వు చాలా తెలివైన దానివి. నన్ను బాగా అర్థం చేసుకోగలవు. ఓమాట చెప్తాను వింటావా?' అన్నారు ఓ నాడు.

అప్పుడంటే కొత్తకనక సిగ్గుపడి వూరుకున్నా.

'మనిషికి జీవితంలో ముఖ్యంగా కావలసిందేమిటి?'

ఇదేదో జనరల్ నాలెడ్జి పేపరులావుంది. ఏం సమాధానం చెప్పేది? 'సుఖం' అన్నాను.

మావారు ఆశించిన సమాధానం రానట్టు మొహం చిన్నబుచ్చుకొని, అంతలోనే ఫక్కున నవ్వారు.

'ముమ్మాటికీ రైటు! కాని ఆసుఖం డబ్బుతోనే వస్తుంది. సృష్టికి మూలకారణం దేవుడైతే, జీవితానికి డబ్బు జీవగఱ్ఱ. తగినంత ఆదాయములేక, ఆశల్ని, కోరికల్ని అణచుకొని ప్రతిక్షణం బతుకుతో పోరాడుతూ సరాసరి జీవితం గడపాలనుకోటం చచ్చు సిద్ధాంతం—డబ్బుతో భూమిని చిటికెనవేలు మీద ఆడించవచ్చు.'

'వెనకటికి శ్రీకృష్ణుడు గోవర్ధనగిరిని పైకెత్తినట్టు.' అన్నాను తెగించి. అన్నట్టు మీతో చెప్పటం మరిచాను. బి. ఏ. లో ఆయన స్పెషలు తెలుగు తీసుకున్నారు. వ్యాసాలు, కథలు రాసిపత్రికలకు పంపేవారట. అటు సూర్యుడు ఇటు వుదయించవచ్చు కాని, ఆయన రచనలు మాత్రం మూడోనాడు సురక్షితంగా తిరిగి వచ్చేవట.

'అలా వేళాకోళం చేస్తే నేను చెప్పను' అంటూ ప్రపంచంలో సుఖాలన్నిటినీ తిప్పి చూపించారు.

'అబ్బ!... నాకునిద్రొస్తోందండీ' అని అడ్డుపుల్లవేశాను.

'మాశావా! చిన్నతనం! ఓపిగ్గా వినాలి మరి'. అంటూ మళ్ళీ భారతం విప్పారు. నేను వయసులో 'అల్లుడికీ,అమ్మాయికీవయసులో చిన్నదాన్నవట! సంవత్సరాలే తేడా' అనేవారు నాన్నగారు.

ఇంతకూ, కొండనుత్రవ్వి ఎలికనుపట్టినట్టు తేల్చిన విషయం ఇది. తనేమో కాస్టు అకౌంట్సు క్లాసులో చేరారుట. అతి దీక్షగా కష్టపడి చదివితే తప్ప ప్యాసవటం గగనకుసుమం. ఈ ప్రయత్నంలో విజయం పొందితే పెద్దఆఫీసరు వుద్యోగం పరుగెత్తుకొస్తుంది. అప్పుడు వూహలు యదార్థమవుతాయి.

'చాలా బాగుందండీ.'

'అలా అంటేకాదు. అర్ధాంగివి కనక సహకరించాలి'.

'అంటే ఆ పుస్తకాలన్నీ నన్నే చదివి మీకు మారుగా పరీక్ష రాసేయమంటారా'' అన్నాను నవ్వుతూ.

'పూర్తిగా విను మరి—నేను చదువుకునేటప్పుడు మధ్యమధ్య వచ్చి తొందర పెట్టకూడదు. నాఏకాగ్రత చెడిపోతుంది. నేను రాత్రి పది, పదకొండు—ఒక్కొక్కప్పుడు తెల్లవారే దాకా చదువుకున్నాసరే. ఆరోగ్యం చెడిపోతుందని అడ్డుపడకూడదు. నీకొంటె నవ్వులు, చూపులు విసరకుండా గంభీరంగా పడుకుని సుఖంగా నిద్రపో. మనోరథం నెరవేరుతుంది. ఆ తరువాత ఈ అనంత విశ్వం మనదే!'

సరేనని తలూపాను. మొదట్లో ఇదంతా వేళాకోళమనుకున్నాను కాని రెండురోజులు పోయాక అక్షరాలా నిజమనిపించింది. రోజుకో గంట చదువుతారనుకుంటే, అంతా తల్లక్రిందులైంది. నేను నిద్రలేచేసరికి ఆరవుతుంది. (నిద్రలో ఆరాక్షసుడితో పోల్చకండి. పుణ్యం వుంటుంది), అప్పటికి ఆయన కనీసం యాభై పేజీలైనా చదివేసుంటారు, నాకంటే ముందర మేలుకున్నందుకు సిగ్గుపడేదాన్ని. ఎనిమిదిన్నర దాకా ఈ చదువు. ఆపైన 'ఆదరా బాదరా'గా పదినిమిషాల్లో నాలుగు మెతుకులు నోట్లోవేసుకొని, కాలుకాలిన పిల్లిలా, తలైనా సరిగా దువ్వుకోకుండా, తమలపాకు చిలకలు అందిస్తున్న భార్యను నిర్లక్ష్యంచేసి రాకెట్లాఆఫీసుకువెళ్ళటం. ఎంతగట్టిగా నిట్టూర్చినా ఆయన చెవిని పడదు. సాయంత్రం చీకటిపడ్డాకే ఇంటికిరావటం. ఆ తరువాత మళ్ళీచదువు, ఒక్కోనాడు రాత్రి మెలకువ వచ్చి చూసేసరికి ఇంకా చదువుతూనే వుంటారు. ఆయన ప్రవర్తన—మనస్తత్వం గురించి ఆలోచిస్తూ ఏ ఒడ్డుకూ రాలేక ఓవారం రోజులు గడిచాయి. ఓనాడు మధ్యాహ్నం పక్కింటి సత్యవతి వచ్చింది. ఈ కొత్త వాతావరణంలో మాట్లాడేది ఆమె ఒక్కతే. ఇరుగుపొరుగువారితో నాకింకా నేస్తం కుదరలేదు.

'శశీ! మెట్రోలో కొత్త పిక్చరు వచ్చింది కదా! అందుకని నాలుగు టిక్కెట్లు బుక్ చేశాం. మా అన్నయ్య, వదిన రావటంలేదు. నీకెలాగూ సినిమా పిచ్చి ముదిరింది కనక ఆ మిగిలిన రెండు టిక్కెట్లు తీసుకో''అంది. సందేహిస్తూ తీసుకున్నాను. ఆయనతో ఎలాచెప్పటం ? పూర్తిగా మారిపోయారాయె!

ఆ మర్నాడుదయం—

షర్టుకాలరైనా సరిచేసుకోకుండా, టై చెయిను దిక్కులేని దానిలా వేలాడుతున్నా గమనించకుండా 'దఢ్, దఢ్' మని మేడదిగుతూ చివరి రెండుమెట్లూ లాఘవంగా దాటేసి గుమ్మం దగ్గర కొచ్చాక గడియారం వంక చూసుకున్నారు.

'తొమ్మిదిన్నర!' అంది గడియారం. లంకా దహనానికి ఆంజనేయస్వామిలా వురుకుతున్న ఆయన్ని చూసేసరికి నాకు నవ్వొచ్చింది.

'ఏమండీ!' అని నెమ్మదిగా పిలిచాను.

వినిపించే వుంటుంది. కాని, వినపడనట్టు కనుబొమలు పైకెగరేస్తూ వాచీ చెయిను సరిచేసుకొంటున్నారు.

'ఏమండీ! మిమ్మల్నే!' అంటూ కంఠస్వరం హెచ్చించాను.

'ఇంటికప్పు ఎగిరేటట్టు ఎందుకలా అరుస్తావ్ ? ఇదివరలో నీకు లక్షసార్లు చెప్పటం జరిగింది. ఆఫీసుకు వెడుతున్న నన్ను పిలిచి ఆపొద్దని. అది అపశకునం. అసలే ఆలస్యమైందని

నేను ఉండబోతుంటేనే, రాజుగారిలా నువ్వొక తప్పు.'

నాకు నిజంగా ఏడుపొచ్చింది. మనుష్యులు ఎంతలో మారిపోతారు!

'మరెలాగండి? మీరేమో ముక్కు మూసుకునేగా వింటారాయె! తలుపుమీద చప్పుడుచేసో, నాతో నేను గొణుక్కుంటో మిమ్మల్ని ఇటు తిప్పాలంటారా?... సాయంత్రం త్వరగా రండి'

'ఎందుకు?' ఆయన కళ్ళింకా మిడిచేసే మరుగెడుతున్నాయి.

'ఆఫీసు విడిచిపెట్టగానే తిన్నగా వచ్చేయండి వచ్చాక చెప్తాను.' అప్పటికే ఆయన చివరి మెట్టుమీదున్నారు.

మలుపు తిరిగేదాకా సాగనంపి లోపలకు వెళ్ళిపోయాను.

'అక్కయ్యోయ్!' అన్న పిలుపు వినబడింది.

భానుమూర్తి! కాలింగు గ్లాస్ తీసి జేబులో పెట్టుకుంటూ 'కులాసాగా వున్నావా?' అనడిగాడు. అతనూ, నేనూ ఒకవూరివారమటమే కాకుండా, ఇరుగు పొరుగున వుండేవాళ్ళం. చిన్నప్పట్నుంచి చనువుగా వుండేవాడు. అంతకు తప్పించి అతనికి నేను వరుసకైనా అక్కయ్యను కాను. కాని బంధుత్వంకంటె ఆత్మీయత గొప్పది. భానుమూర్తి వుద్యోగంలో చేరి సంపాదిస్తున్నాడన్న మాటేగాని చిన్నపిల్లాడిలా మాట్లాడతాడు. అతని 'అతి తెలివి'మూలంగా మేం రెండుమూడు సార్లు చిక్కుల్లో పడ్డమాట వాస్తవం. చిలిపి చేష్టలు చేయటం వాడి నైజగుణం. అయినా మావారికీ, నాకూ అతనంటే ఒకవిధమైన ఆప్యాయత, అభిమానం వున్నాయి. అతనూ, మావారూ ఒకే ఆఫీసులో పనిచేస్తున్నారు.

ఉన్నట్టుండి భానుమూర్తి పకపక నవ్వటం మొదలెట్టాడు. 'పిడికేమైనాదెయ్యం పట్టిందా!' అనుకున్నాను.


'అది సరేకాని లక్కయ్యా! ...' అంటూ ఏదో చెప్పబోయాడు, కాని మళ్ళీ నవ్వుదొంతరలు పదింతలుగా పొంగి పొరలి మాటల్ని ముందుకు సాగనివ్వలేదు.

'ఏమిట్రా వెర్రినవ్వు? ... నాకు చెప్పండి.' అంటూ వెనక్కి తిరిగాను.

ఈసారి బలవంతాన నవ్వు మరుగెత్తుకొచ్చి 'అక్కయ్యోయ్! ... అబ్బ! పాపం! బావను రాత్రిళ్ళు కొంచమైనా — అంటే అధమం అయిదుగంటలైనా సుఖంగా నిద్రపోనివ్వు!' అన్నాడు.

'ఛీ! ... అవతాయి!' అన్నాను కోపంగా.

'అది కాదు. సంపూర్ణంగా విను. బావ యీరోజు పద్ధ పూర్తిగా మరలు చిత్తగిస్తున్నాడు. ఉదాహరణకు ఓ సంఘటన — నిన్న వుదయం మౌంట్‌రోడ్ క్రాస్‌చేసి పుట్‌పాత్ చేరుకునేటికి మూడు మోటారు కార్లును, రెండు లారీలను, ఓ పోలీస్‌వాన్‌ను బెదిరించి, ఫర్లాంగు దూరం నుండి సెంటుమనాయిని ముక్కుపుటాల్ని తోలుతున్నా గమనించక ఎదురుగా వస్తున్న అవ్వాయిని ఢీకొని స్తంభానికి చేరవేసి క్షమాపణ చెప్పుకున్నాడంటే ఏమనుకోవాలి?'



విశ్రాంతి — ఎ. వి. వి. నరసింగరావు

ఊపిరి తీసుకునేందుకు గావలాలు కాసేపు ఆగాడు.

'నిన్న బాస్ వచ్చేసరికి ఆలస్యమైంది. బావ కుర్చీలో పడుకుని, ఓకాలు టైప్‌రైటర్ మీద వుంచి — నిన్నుగురించే గావలాలు — తీయని కలలు కంటూ సుఖ నిద్రలో మునిగిపోయాడు. ఇంతలో యముడిలాంటి ఆఫీసరు వచ్చాడు.

'బాగ్! అయ్యగారికి ఎంత శ్రమ చూడు! మెడ నొప్పెడుతుంది పాపం! కనిపించటంలేదా? పరుప్పా, తలగడాపర్ది పక్క వేయలేవురారాస్కెల్?' అనకిపేదాకా బావ మేలుకోలేదు. ఇంతకూ ఆ 'రాస్కెల్' అన్న పదం ఎవరికి చెందుతుందని ఆలోచించి ఇంతవరకూ అంతు తేల్చుకోలేదనుకో! ఇలా అయితే వుద్యోగానికివైష్ణవ చిహ్నం తప్పదు. అంటే సంగానామాలు. మా ఆయన్ని జాగ్రత్తగా చూసుకో — అప్పుడే ఆలస్యమైంది. బావకు పడ్డ అక్షింతలు నానెత్తిన పడేట్టున్నాయి.' అంటూ సైకిలెక్కి పోయాడు. ఇదంతా ఆ 'మరుపు' మూలానని చెబుదా మనుకున్నాను కాని ఆ పిడుగు నమ్మడు. వేళాకోళం పట్టిస్తాడు.

మధ్యాహ్నం రెండింటికే జడ వేసుకుని, సిల్కు చీర కట్టుకుని సిద్ధంగా వున్నాను. ఇంతా చేసి ఆయన దొంగసాకులు చెప్పి తప్పించుకుంటారేమో నన్న భయం ఒక వంక పీడిస్తూనే వుంది. రెండూ పదికి ఆయనవచ్చారు. మిట్ట మధ్యాహ్నం ముస్తాబై, చిరునవ్వులు చిలికిస్తున్న నన్ను చూసి 'ఏదో వుందని' నిర్ణయించారు. కాఫీ అందుకుంటూ 'ఏమిటి కథ?' అనడిగారు.

'కథా—కమామీషూ—త్వరగా తెమలండి. సత్యవతి టిక్కెట్లిచ్చింది. మెట్రోకి మూడయ్యేలోగా వెళ్ళాలి. ముందుగా చెప్పివుంటే రాత్రి దాకా ఇంటివంక చూడను.' అన్నానో లేదో ఆయన ముఖం వెలవెల బోయింది. చిరునవ్వు మాయమై కళ్ళల్లోంచి విషాదం తొంగి చూసింది.

'చంపేశావ్ శశీ!... సరిగ్గా మూడుంబావుకు స్పెషలు క్లాసుంది. అదీ ఇదీ అయితే లెక్కచేయను. కాని ఫాక్టరీ ఆర్గనైజేషన్ చాలా కష్టమైన సబ్జక్టు.'

నాకు ఒకవంక కోపం, మరోవంక వుడుకు మోత్తనం వచ్చాయి.

'ముందు ఫామిలీ ఆర్గనైజేషన్ సంగతి చూడాలి'. అన్నాను ఆవేశంతో. అబ్బే! దేవాదులు దిగివచ్చినా ఆయన కదలరు!

'తెలివైన దానివికదూ! కోపగించుకోకు— దూచి సహించలేను. నిన్ను సినిమా హాలు దగ్గర దిగవిడిచి తిన్నగా క్లాసుకు పోతాను'.

'ఏం! వన్నెవరూ ఎత్తుకుపోకుండా బాడీగార్డులా వెనకాల వస్తారా? అస్తమానం చదువు, పట్టబండలు. ఒక్కరోజులో ఏం పోతుంది? ముద్దూ ముచ్చట తెలియదు. పోనీ ఆ చదువు అయ్యాక పెళ్ళి చేసుకోకూడదూ? అనరిచాను. చెప్పొద్దూ! నిజానికి ఏడుపుకూడా వచ్చింది. సత్యభామకు మల్లే అలంకరణంతా తీసి విసిరేద్దామనుకున్నా. కాని ఆమెకు దాస దాసీజనం వున్నారు. కనక అన్నీ ఏరి యధాస్థానంలో వుంచుతారు. నాకెవరున్నారు? మళ్ళీ నేనే సర్దుకోవాలి. సత్యవతి మొగుడితో రిక్షాలో వెళ్ళటం చూసేసరికి కన్నీటి బిందువులు చెంపమీదకు చటుక్కున జారాయి. ఈ ఆందోళన సినిమా చూడనందుక్కాదు. కొండంత ఆశాభంగం కలిగినందుకు. 'అలా అడుగు. చెప్తాను'' అంటూ మొదలు పెట్టారు.

తనకప్పట్లో పెళ్ళివద్దని శత మొండిగా సహస్రమొండిగా వాదించారట. కాని తల్లివినకుండా పెళ్ళి చూపులకు తీసుకుపోయిందట. అక్కడకూడా పరిస్థితులు అనుకూలంగా లేవు. పెళ్ళికూతురుకు ఏ మెల్లకన్నో, ఎత్తుపళ్ళో వుండి వుంటేఆవంకపెట్టి బతికి బయట పడేవారు. కాని, చెంపకు చేరడేసికళ్ళు. అందులోనూ కాటుక పెట్టుకున్నానట. ఆకళ్ళు అటూ యిటూ కదులుతుంటే అనంత విశ్వంలో అక్కడక్కడా చెదరిపడివున్న సౌందర్యం పోగుపడిజీవం తెచ్చుకుని ముసి ముసి నవ్వులు నవ్వుతూన్నట్టుండట. (ఇదంతా మావారి వర్ణన సుమండీ!) తనభార్య అందచందాల్నిపొగిడేస్తే వుబ్బి తబ్బిబ్బైపోతుందని భర్త అభిప్రాయం.

'నీలాంటి పెళ్ళాం తల్లకిందులా తపస్సుచేసినా లభించదు. అయితేనేం? వివాహం విద్యా నాశనం' అంటూ ముగించారు. తను పట్టిన కుందేటికి మూడేకాళ్ళు అన్నట్టు మూడింటికి క్లాసుకు వెళ్ళిపోయారు. ఈయన పెద్ద చదువు నాకో సమస్య అయిందంటే నమ్మండి.

ఆరోజు.

తలంటి పోసుకుని జుట్టుచివర ముడేసుకున్నాను. దొడ్లో కోకొల్లగా పూసిన మల్లెపూలు దండకట్టి తల్లో తురుముకున్నా. అవంటే నాకు ప్రాణం. కిటికీలోంచి చల్లగాలి వీస్తోంది. ఆయన టేబిలులైటు ముందర కూర్చుని దీక్షగా చదువుకుంటున్నారు. గడియారం తొమ్మిది కొట్టింది.

'శశీ! తొమ్మిదైంది! పాపం! పొద్దున్ననగా లేచావు. తీరికలేకుండా ఇంటిపనులన్నీ చేస్తున్నావు. అలసిపోయుంటావు. వెళ్ళి పడుకోరాదూ ?' అన్నారు.

'మీకరుణాపూరిత హృదయానికి నమస్కారం! కాని దెయ్యాలు వస్తాయి. భయంగా వుంది.' అన్నాను స్వతంత్రించి. (తప్పదు మరి.)

'చంపావ్! నేనింకా యాభై పేజీలు చదవాలి. కొంచెం నోట్సుకూడా రాయాలి. అదంతా పూర్తయ్యేసరికి కనీసం పన్నెండవుతుంది. ఆదలా వుంచి ఒంటిగంటకుకాని దెయ్యాలు షికారు బయలుదేరవు. వాటికిమాత్రం సంసారం చక్కబెట్టుకోవద్దూ ?'

ఇంక వాదించి లాభంలేదు. మరోపదినిమిషాలు చూశాను. చలనంలేదు. దగ్గరకెళ్ళి పుస్తకం లాక్కుని మూసేసి షెల్ఫులో వుంచాను.'

'ఇదేవిటి ? రాక్షసత్వం మొదలు పెట్టావు' ఆ కంఠంలో కోపం లేదు. అంతే—ఆనాటికింక చదువులేదు. కాని మావారు నాకంటె పదాకులెక్కువే చదివారు. మర్నాటినుండి వారో సమస్య సృష్టించారు.

ఆయనకేమో ఆఫీసులో ఎక్కువట. అందుచేత రాత్రి తొమ్మిది గంటలదాకా వూపిరి సలపకుండా పనిచెయ్యాలిట. ఇంటికొచ్చేసరికి బాగా సద్దుమణిగి వెన్నెల వృధాగాకాసేది. 'అలా వూరికే బండచాకిరీ ఎవరైనా చేస్తారటండీ ?' అంటే —

'చంపావ్! అందుకు తగిన అదనపు పారితోషికం ముడుతూందిగా! దాంతో నీకోమంచి పట్టుచీర — ఏం ? సరేనా ?' అని వూరించారు.

అలా రెండు మూడురోజులు గడిచాయి. నాకేమో క్షణం యుగంలా గడిచేది. పొద్దున్న తొమ్మిదింటికి వెడితే, రాత్రి పదింటికే రావటం ఫీ! ఏం వుద్యోగం!

ఆమర్నాడుగామోలు, భానుమూర్తి ఆఫీసుకు పోతూ అరుగుమీదున్న నన్నుచూసి ఆగాడు.

'పూర్వకాలపు మహామంత్రిలా పదింటికి, బయలుదేరావు ?'

అని వెంటనే నాలిక్కరచుకున్నాను. భానుమూర్తి నోటికి తాళం వేయటమే తరువాయి. గంగలా ప్రవాహం సాగిపోతుంది. నాలుగు హైడ్రోజన్‌బాంబులు ఏడేసినా ఆధోరణి ఆగదు. తన ఆఫీసుగురించి, అధికార్లను గురించి సవిస్తరంగా వుపన్యసించి, ప్రపంచం మొత్తంమీద అలాంటి ఆఫీసు లేదని తేల్చాడు.

'చెప్పు ఆఫీసులాగే వుంది. రాత్రి తొమ్మిదింటిదాకా వెట్టిచాకిరీ చేయించుకోటం. భానుమూర్తి ఆఫీసును ప్రాణం కంటె వెయ్యిమడుంగులు ఎక్కువగా ప్రేమించాడు కనుక రౌద్రాకారం దాల్చి, సైకిలు పెడలుమీద ఓకాలుంచి (శివ తాండవం గుర్తుకొచ్చినట్టుంది.) 'హతోస్మి! టంచనుగా అయిదింటికే, లోపలవుంటూన్నా కూడా ససేమిరా వీల్లేదని గూర్ఖా మెడపట్టి అరమైలుదాకా తరిమేసి తలుపు తాళంవేసి గువమ్మానికి జేరబడి కునుకు తీస్తాడు.' అన్నాడు.


'అయితే మీబావగారు తొమ్మిదింటిదాకా ఎలా పనిచేస్తున్నారు ? గూర్ఖా కంటబడకుండా ఏబల్లకిందో — కుర్చీకిందో కూర్చుంటారంటావా ?'

భూభువనాంతరాలు దద్దరిల్లేటట్టు నిమిషం పాటు ఓధ్వని.

అంటే మా ముందు ఆ తమ్ముడు నవ్వుతున్నాడన్నమాట!

'అదా! బావకళ్ళుగడియారంమీదే వుంటాయి అయిదవగానే రెండేఅంగల్లో ఆఫీసు ఆవరణదాటి పిరభద్రం ఇల్లు చేరుకుంటాడు.'

[మిగతా వచ్చేసంచికలో]

# హూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యను గురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయుతేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయితు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థ యాత్రలు. వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, అకస్మాత్తు ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము. వి. పి. గా పంపగలము. వి. పి.చార్జీలు ప్రత్యేకం. దుష్ట గ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (A. W. 13) Jullunder City.